# పర్యవసానం

రచన:
పి. హెచ్. మల్లిబాబు.

[ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల గ్రామాధికారుల వ్యవస్థ రద్దు చేయబడింది. దీనిమీద ఇంకా తర్జన - భర్జనలు జరుగుతున్నాయి. ఇది ఒక రాజకీయ సమస్యగాకూడా మారింది. త్వరలో తెరమరుగు కానున్న ఈ వ్యవస్థలోని గ్రామాధికారుల చిద్విలాసాలు రేఖా మాత్రంగా చిత్రిస్తున్న ఈ కథ ప్రస్తుత పాఠకులకు ఆసక్తికరంగా ఉంటుందని భావన.
—రచయిత.]

శ్రీకాకాలం ఎండ చిటపటలాడిస్తోంది. చింతచెట్లకింద మలకమంచాలమీద బైఠాయించిన గ్రామాధికారులు బక్కరైతులమీద దూం ధాం చేస్తున్నారు. పొన్నుగర్రలు చేతబుచ్చుకుని తలారీలు అక్కడికీ ఇక్కడికీ పరవళ్ళు దీస్తున్నారు.

ఆ యేడు ఆ ప్రాంతమంతా అనావృష్టికి గురై పంటలన్నీ పాడైపొయ్యాయి. పేదరైతులు ఎంతో కటకటలాడిపోతున్నారు. రబీ పంటలు వేశారు. కాని అవికూడా ఏమంత ఆశాజనకంగా లేవు. అదును కుదరక, సరైన విత్తనాలు దొరకక, పెట్టుబడులులేక ఇతరవసతులు సమకూరక ఆ పైర్లు అల్లల్లాడిపోతున్నాయి. అప్పులబాధలలో, ఆకటిమంటలతో రైతులు ఆట్టుడికిపోతున్నారు. సరిగ్గా ఆ సమయంలోనే పిస్తులవసూళ్ళు వచ్చిపడ్డాయి.

నిజానికైతే ఈ సంవత్సరం ఈ ప్రాంతాన్ని అనావృష్టి పరిస్థితులవల్ల దుర్భిక్షప్రాంతంగా ప్రకటించి, పిస్తు మాఫీ చెయ్యవలసింది ప్రభుత్వం. కాని ఈప్రాంతంలో ఎక్కువ భాగం తెలివితేటల్లోనూ, ఆస్తిపాస్తుల్లోనూ వెనుకబడివున్న ప్రజలు కావడంవల్ల - ఈవిషయం పైవాళ్ళెవరూ పట్టించుకోలేదు. తమ పరిస్థితులగురించి పాలకులదృష్టికి తీసుకపోయి, న్యాయము సమకూర్చుకొనే చైతన్యం వీళ్ళలో లేదు. కొద్దిమంది కలిగిన భూస్వాములు ఈ ఏరియాలో ఉన్నప్పటికీ వాళ్ళకి ఇబ్బందీ లేదు. ఎండినా వండినా ఒకటే. తరతరాలకి సరిపడే సంపద సమృద్ధిగా వుంటుంది. ఇల్లాంటి బోడిశిస్తు మాఫీగురించి హైరానాపడి ఆందోళన చెయ్యవలసిన పనివాళ్ళకి లేదు. అదీగాక ఇల్లాంటి ఆందోళనకూ అవీ ప్రారంభిస్తే ఆ వెనుకబడ్డజనం తెలివిమీరి, ముందు ముందు ఏం ముప్పు తెస్తారోనని లోలోపల భయం కూడా వాళ్ళకి. అదృష్టవశాత్తు ఏకారణం వల్లనో ఈ ప్రాంతం మొదటినుంచీ అలక్ష్యం చేయబడుతూ, అన్నిరంగాల్లోనూ అభివృద్ధి కుంటుబడింది. అది ఎప్పుడూ అలాగే కొనసాగాలని ఇక్కడి కొద్దిమంది తెలివిమంతుల కలిగినవాళ్ళ కోరికకూడా। అల్లాంటివాళ్ళకు ఎప్పుడూ ఏ బాధలూ లేవు. శిస్తుగురించి వాళ్ళని వత్తిడి చెయ్యనే చెయ్యరు. ఎటువచ్చీ చిన్నకారు, సన్నకారు రైతులకే బాధ. శిస్తు కాస్త ఆలస్యమైతే సర్కారువాళ్లు ఊర్కోరు. గొడ్డు గోదా జప్తు చేస్తారు. ఏమీ లేకపోతే ఆడవాళ్ళ మెడల్లోని పుస్తెలైనా వేలంవేసి కట్టించుకుంటారు. దేశమంతా ఎట్లా వుందోగాని, ఈ మారుమూల వెనుకబడిన ప్రాంతం ప్రజల పరిస్థితి ఇదే।

చేతిలో పైసాలేక రైతులు తొక్కుళ్లాడుతుంటే, పట్వారీ పటేళ్ళ జబర్దస్తీ మరీ పెచ్చురేగిపోతోంది, ప్రతిరైతునీ తప్పిపోకుండా పిలిపిస్తున్నారు, చింతచెట్ల కిందే మందబెట్టి శిస్తుకట్టి మరీ కదలమని నిర్బంధిస్తున్నారు. నాలుగురోజులు వాయిదా యివ్వండని కాళ్లా వేళ్లా బతిమాలినా, కన్నీళ్ళు పెట్టుకున్నా ససేమిరా వినిపించుకోవడంలేదు. రైతులు పీరుకారి గుడ్డలతో బక్కచిక్కి, బిక్కచచ్చి, నిస్సహాయంగా, దిగాలుబడ్డ మొగాలతో దీనంగా నిలబడిపొయ్యారు.

ఇంతలో గజ్జెలమోతతో సవ్వారికచ్చడం సుడిగాలిలా అక్కడికి దూసుకొచ్చింది. శరవేగంతో ముందుకు దూసుకపోతున్నదల్లా, ఎందుకనో అక్కడ హటాత్తుగా ఆగిపోయింది. అందులో రావ్‌సాబ్ కనిపించాడు, ఆయన్ని చూడగానే అక్కడున్న బక్కరైతులందరికీ ఒక్కసారి ప్రాణాలొచ్చినట్లయింది. ఒక్కడంటువ లేచివెళ్ళి 'దండాలు దొరా!' అంటూ చుట్టుమూగారు.

అంతసేపు మంచాలమీద ఠీవిగా బైఠాయించి నవాబు దర్జా వెలిగించిన గ్రామాధికారులు అమాంతం, నాగస్వరం ముందు నాగుబాముల్లా, నసరుతగ్గి, పంచలు సర్దుకుంటూ, కంగారుగా కచ్చడం దగ్గరకువెళ్ళి, రావుసాబ్‌కి దండాలు పెట్టారు. తలారివాళ్ళు సరేసరి ఒంగొంగి దండాలుపెడుతూ

చేతులు కట్టుకొని, అతి వినయం ప్రదర్శిస్తున్నారు. రావుసాబ్ ప్రతివందనంచేసి, వాళ్ళవైపు సర్వజ్ఞునిలా ఓ చూపు చూసి, మళ్ళీ దృష్టిమరల్చి రైతులకేసిచూసి పలకరించాడు. 'ఏంది! కాపులు కరణాలు ఒక్కరాదె సేరిన్రు!'

'ఏ బాప్పిందొర! ఈ మలకపునాస పంట బొత్తిగనె పాయె! కిస్తులు కట్టమని సర్కారోళ్ళు యాతన పెడుతున్నారు. యట్ల సేసేదిదొర! మాకు పెద్ద సావొచ్చింది దొర!' రైతులు గొల్లుమంచు, 'మేం గోటుగాండ్లమైతిమి. చేతిలో పైసలేదు. తింటానికి బువ్వ సుద్దలేదు. కిస్తులేడ కడతం? దేవుడుమాఖుగ తమరొచ్చిన్రు! మాకేదో దారి జూయించండి! మీయంటిదొర్లే మమ్మల్ని రచ్చించాలె!' రైతులందరూ చుట్టుముట్టి రావుసాబ్‌ని కదలనియ్యలేదు.

రావుసాబ్ పెదవివిప్పి సమాధానం చెప్పలేదు. చేతిలో అభయాస్త్రమిస్తున్నట్లుగా అభినయించి, వాళ్ళని సద్దుపరచి, కచ్చడంలోంచి కిందికి దిగాడు.

గ్రామాధికారులు మరీ కంగారెత్తిపోయారు.

'దొరా దయచేయండి!' పటేలు మంచం దగ్గరికి లాగాడు.

పట్వారీ దుప్పటి సర్దాడు.

రావుసాబ్ మంచంమీద ఠీవిగా కూర్చున్నాడు.

గ్రామాధికారుల ప్రాణాలు పింజెం పింజెం అంటున్నాయి.

తలారీలు ఏక్షణంలో ఏ ఆజ్ఞ జారీచేస్తే అది తక్షణం పాటించేలా భయభక్తులతో, అణగి మణగి, నిలుచున్నారు.

'ఏంది పట్వారీసాబ్! రైతులమీద ఎందుకు జబర్‌దస్తీ చేస్తున్నరు!' రావుసాబ్ సూటిగా అడిగాడు.

గ్రామాధికారులు కలవరపడ్డారు.

'చిత్తం దొర! జబర్‌దస్తీ చేస్తలేం. జరజల్దిగ కిస్తులు వసూలు చెయ్యాలెనని పైన సర్కారు తొందరపెడుతున్నది. అందికని మేం కాస్త గట్టిగడుగుతున్నం, అంతె! ఇందులేమన్న మా పొర్పాటుంటె జరమాపు జెయ్యండి! మాదేంవుండది. మేంకూడ జీతగాండ్లమే,' ఒకొక్క ఒకొక్క మంటూ గ్రామాధికారులు ఆయన్ని బ్రతిమాలటం మొదలెట్టారు.

'మీరు జీతగాండ్లో ఎవ్వరో ఈరందరికెరికే! గద్యరె గాని - పంటలు పోయినకాడెల్ల కిస్తులు మాపుజెయ్యాలె అని మంత్రులడికిన జెపుతుండని పేపర్లో సదవలె మల్ల!
........'

'చిత్తం! చిత్తం! చదివిన.'

'అయితే మల్ల ఈ యవ్వారమేంది!'

'ఏం చెయ్యమంటరు సార్! సర్కారోళ్ళ ఏం హుకుం పంపలె ఇందుగురించి కిస్త వసూళ్ళు మేమెల్ల బందు జెయ్యాలె!' తమ అసహాయత్వాన్ని వెల్లడించారు గ్రామాధికారులు.

రావ్‌సాబ్ రైతులవంక తిరిగి యిలా అన్నాడు: ''ఈళ్ళ మాటలు ఇంటున్నారులె! ఈళ్ళు ఇట్లనె జెప్తరు. ఇట్లనె జెస్తరు. దీనికి మనం ఏం చెయ్యాలనంటె-ఒకటే మార్గం. మనం కిస్తులియ్యకుండ బందు జెయ్యాలె!''

''అట్లనా!'' రైతుల గుంపులోంచి ఎవరో అన్నారు.

''అంతె!'' అన్నాడు రావ్‌సాబ్.

రైతులు ఒకరి మొఖా లొకరు చూసుకున్నారు. ఎవరూ మారు మాట మాట్లాడలేదు.

''మొఖా మొఖాలు సూసుకుంట, పీక్లు నవులుకుంట, నోళ్లూసుకుంటె ఏమవుతది? అందరు ఒక కట్టడి మీదుండాలె. కిస్తు మాపు చెయ్యాలె అని సర్కారు వదగాలె! అప్పుడింక యీ పట్వారీ, పటేళ్ళు, తలారోళ్ళు ఏం చేస్తరు? సర్కారే కదులుతది, మన మాట ఇంటది. కిస్తులు మాపైతయి!'' రావ్‌సాబ్ ఆత్మ విశ్వాసం ఉట్టిపడుతున్న కంఠంలో ఉద్ఘాటించాడు.

ఎల్లప్పుడూ - మాచే తయారు చేయబడిన
♦ పావ్‌లిన్ ♦ విజయ్ ♦ సిల్వర్
♦ అనిన్ ♦ బాబి ♦ రోలెక్స్
బనియన్లనే వాడండి. అవి బనియన్లకెల్లా అత్యుత్తమమైనవి.
MEXICO KNITTING MILLS (trade mark)
Phone: 22016
MEXICO KNITTING MILLS
43-A, Cauvery St—TIRUPUR - 638602

అంత గట్టిగా రావ్‌సాబ్ తమ తరఫున వాదించడంతో ఒక్క రైతులకు ఎక్కడలేని బలం పుట్టుకొచ్చింది. "గట్లనె చేస్తం దొరా! కిస్తులు సచ్చిన కట్టం!" రైతులు బిటారుగా నిలబడి ఏక కంఠంగా ఘోషించారు.

గ్రామాధికారులకు మరీ అదురు పుట్టుకుంది.

రావ్‌సాబ్ గ్రామాధికారుల వంక తిరిగి అన్నాడు.

"మీరు నాలుగు రోజులు కిస్తు లొసూలు ఆపండి! ఆపెంక ఎట్లయితే అట్లయితది. ఇప్పుడు మాత్రం యీ రైతులు శస్తే కిస్తులు కట్టరు. ఎళ్ళండి!"

"చిత్తం దొరా! మీరు చెప్పిన లెక్క చేస్తం! మమ్మల్ని మాత్రం దయ దల్చాలె!"

పట్వారీ, పటేలూ ఆదరా బాదరా దస్తం సర్దుకొని— "దండాలు, రావ్‌సాబ్! మళ్ళొస్తం." అంటో దండాలు పెడుతూ గబగబా అక్కడినించి వెళ్ళిపోయారు.


రైతులు స్వేచ్ఛగా ఒకసారి నిట్టూర్చారు!

రావ్‌సాబ్ ఆ ప్రాంతంలో పేరు మోసిన పెద్ద భూస్వామి. తాతల కాలం నుంచీ వాళ్ళకు పెద్ద జమీనుంది. ఇటీవల సీలింగ్ యాక్టులవీ వచ్చినా కూడా సెంటు భూమి కూడా వారిది పోలేదు. రావ్ చదువుకుంది ఆ రోజుల్లో ప్రాథమిక పాఠశాల చదువైనా, ఆ తరువాత హైదరాబాద్‌లో మకాం పెట్టి అక్కడే స్థిరపడి పోవడంతో, ఆయన తెలివి తేటలూ, పలుకుబడీ అద్భుతంగా పెరిగిపోయాయి. పెద్ద పెద్ద రాజకీయ నాయకులతో ఆయనకు సన్నిహిత పరిచయం వుంది. స్టేటు నుంచీ సెంట్రలు దాకా ఆయనకు కాని పనంటూ లేదు. ఆయన అప్పుడప్పుడు పంటల సీజనులో స్వగ్రామం వచ్చి పోతుంటాడు. ఇక్కడ భూములూ, వ్యవసాయాలూ చూసేందుకు నమ్మకమైన ఏజెంట్లున్నారు. ఎంతో మంది నౌకర్లున్నారు. అక్కడ పట్నంలో ఆయనకు పరిశ్రమలున్నాయి. ఫ్యాక్టరీలున్నాయి. ఆయనకు కొదవేంటి? ఆయన చేయ లేదేంటి? ఖద్దరు వేస్తాడు. కార్లలో తిరుగుతాడు. అంగ బలంతో, అర్థ బలంతో ఆయన సాధించనిదంటూ లేదు. అందుకే ఆయనంటే అందరూ అగ్గగ్గలాడి పోతారు.

"కిస్తులు ఇయ్యకుండ ఊరుకుంటే సరిపోతాది?" రావ్‌సాబ్ రైతుల్ని ప్రశ్నించాడు.

"ఏం చెయ్యాలె మల్ల ..." రైతులు తెల్లమొగాలు వేశారు.

"నేను సెప్త. సెప్పినట్లు చెయ్యాలె! ఈడ పంటలు పోయిన మతలబు పైన సర్కారుకు తెలపాలె. అందుకు యీడ రైతులందరు దస్కతులు పెట్టి దరఖాస్తులు పైకి పంపాలె! మల్ల నేను ఇంత ముందటినుండె దీని మీద కోషిష్ జేస్తుంద! పట్నంల గాకుంటె, ఆపెంక ఢిల్లీ బోవాలె! పైరవి జెయ్యాలె! దీనికి చాల పనుంటది. జర పైసలుకూడ కావాలె. మీరు రైతులందరు ఎవరికి తోచనైన లెక్క వారు ఏసుకోవాలె! విధి పోగు జెయ్యాలె. శిస్తు మాఫీ తప్పవస్తది!" రావ్‌సాహెబ్ వివరించాడు.



***

"దాగుడు మూతలు"

చిత్రంలో

శరత్ బాబు - [illegible]

***

మా ప్రత్యేక తయారింపులు ::

- 100% ఫైన్
- పాయల్ ఫైన్
- జిప్పీ ఫైన్
- మైసన్ ఫైన్
- రాకెట్ ఇంటర్ లాక్

R. K. S. KNITTINGS * TIRUPUR *

Regd. No. 342215

Phone: 22016

**R. K. S. Knittings**

**43, Cauvery St, TIRUPUR - 638 602.**

రైతులు ఆ సూచనకి అంగీకారంగా తల లూపారు. రావ్‌సాబ్ కొంచెం సేపు ఏదో ఆలోచించి, రైతుల నుద్దేశించియిలా అన్నాడు.

''మనకి వానలు లేక ఈ ఏడు పంటలు పండలె. ఈ లెక్కన వచ్చేటేడుకూడ వానలు లేకుంటె పంటలు పండవు మల్ల. ఇల్లు ఎన్ని మలకలని కిస్తు మాఫీలు తెచ్చుకుంటం! కిస్తు మాఫి అయితదనుకో! అయితే మాత్రం మనం ఏం తిని బతకాలె! అందుకని మనకు వానలున్న లేకున్నకూడ పంటలు పండాలె! అంటే దాని కోసం ఏదన్న ప్లాను చూసుకోవాలె మనం. ఏమంటరు?'' రావ్‌సాబ్ అడిగాడు వాళ్ళని.

''ఔ! మంచిదె మల్ల!'' తలకాయ లూపారు రైతులు.

''ఈ ప్రాంతంలో మనకి పెద్ద ఏరుందది. అందుల వానకాలం మస్తుగ నీరుంటది. అది అంతబోయి గంగల గలుస్తది. అందువల్ల మన దెగ్గరా ఏరుండి ఫాయిదేంటి? లేదు. అయితె మనమేం చెయ్యాలె? ఆ ఏటి నీరు మన జిరాయితీకి ఉపయోగపడే యింతజాం చూడాలె. పంపింగ్ స్కీము మీ కెరికినా - లిఫ్టిరిగేశనంటరు. కరెంటు మిషిన్ల ద్వారా-గా నీరు నీళ్ళలానికైన, ఎంత దూరమైన పారించొచ్చు! లేకుంటె గాయేటికి ఒక కట్టకట్టి రిజర్వాయరు ఏర్పాటు చేసుకోవచ్చు. కాలవల మూలంగా భూములకి నీరు సప్లయి చేసుకోవచ్చు. లేదంటే మన భూముల్లో బోరుబాయి తీసుకోవచ్చు. వాటి వల్లకూడ నీరు రప్పిచ్చి పంటలు పండిచ్చుకోవచ్చు! ఏదన్న చేసుకోవచ్చు!'' రావ్‌సాబ్ చెప్తున్నాడు.

''చేసుకుందాం!'' రైతులు అంగీకారం వెలిబుచ్చారు.

''చేసుకుందామంటే మాటలు కాదు. పైసలు కావాలె. సర్కారు వాళ్ళకి రాసి ఇంజనీరింగ్ వాళ్ళని రప్పించి, ఏది బాగుంటదో, ఎంతైతదో ఎస్టిమేట్ వేయించాలె! దీనికి, తరువాత ఎస్టిమేట్‌ని బట్టి నిర్మాణానికి డిపాజిట్ కట్టడానికి ఏలులు కావాలె. నేను నా సొంతంగా ఇరవై ఏలు పెడత! మిగిలిన పాతికో, ముప్పయో మీరు పెట్టాలె! ఇంతకు మూడొంతులు సర్కారు ఖర్చు పెడతది. మనకి ఏదన్నా నీటి ఆదరువు ఏర్పడుద్ది. ఏమంటారు? మనకి లాభం కాద?''

''ఔ!'' అందరూ అవునౌ నన్నారు.

---

సింహాసనం

కృష్ణ కథానాయకుడుగా నటిస్తూ కథ, స్క్రీన్‌ప్లే ఎడిటింగ్, నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలను నిర్వహిస్తున్న 'సింహాసనం' హైదరాబాద్ అన్నపూర్ణ, పద్మాలయా స్టూడియోలలో ఇటీవల పూర్తయిన రెండవ షెడ్యూల్‌తో సగం భాగం చిత్రీకరణ పూర్తయింది.

ఈ చిత్రం మూడవ షెడ్యూల్ హొగెనికల్‌లో జరిగింది. ఈచిత్రంకోసం ప్రత్యేకంగా ఇక్కడ కొన్ని సెట్స్ నిర్మించారు. కొన్ని ముఖ్య పోరాట దృశ్యాలు, కృష్ణ, మందాకినీలపై ఒక పాట చిత్రీకరిస్తారు.

కోట్ల రూపాయల వ్యయంతో తెలుగు, హింది భాషలలో నిర్మాణమవుతున్న ఈచిత్రంలో తెలుగులో కృష్ణ, అంజాద్ ఖాన్, గుమ్మడి, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, కాంతారావు, బాలయ్య, గిరిబాబు, త్యాగరాజు, సుదర్శన్, రాజ్ వర్మ, రచయిత మహారథి, జయప్రద, వహిదా రహమాన్, మందాకినీ, రాధ ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు.

సంభాషణలను మహారథి వ్రాయగా, సంగీతాన్ని బప్పీలహరి, కెమెరాను: వి. ఎస్. ఆర్. స్వామి, కళను: భాస్కరరావు, నృత్యాలను: శ్రీను, పోరాటాలను: వీరూ దేవగన్ నిర్వహిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్: జి. హనుమంతరావు, జి. ఆదిశేషగిరిరావు.

"అందుకని యీ ప్రాంతంల రైతులందరూ ఎకరానికి ఇంత లెక్కన పైసలు యేసుకోవాలె! పాతిక ముప్పయి యేలుకూడ బెట్టాలె. పంపింగ్ స్కీమో, రిజర్వాయరో తెచ్చుకోవాలె. అప్పుడుగాని మన ఏరియా బాగుపడాలె. మనం ఇంత తినాలె, ఇతర్ల కింత పెట్టాలె!" రావ్‌సాబ్ ఎంతో చక్కగా ఆ విషయం రైతులకు వివరించాడు.

ఆ తరువాత ఆ ప్రాంతంలో అనేక చోట్ల చాలా సమావేశాలు జరిగాయి. ప్రతిచోట సిస్తుమాఫీ ఉద్యమం గురించీ పంపింగ్ స్కీము గురించి రావ్‌సాబ్ రైతులకు వివరించి చెప్పాడు. రైతులు ఎంతో శ్రద్ధగా విని, ఆయనకు అన్ని విధాల సహకరించడానికి అంగీకరించారు.

* * *

సంవత్సరం గిర్రున తిరిగిపోయింది. మళ్ళీ మాఘ మాసం వచ్చింది. శీతాకాలం ఎండ చిటపట లాడిస్తుంటే, చింతచెట్ల క్రింద గ్రామాధికారులు బైఠాయించి, రైతుల్ని మందపెట్టి సిస్తు వసూళ్ళ కోసం జబర్దస్తీ చేస్తున్నారు. ఈ సారి జులుం మరీ ఎక్కువగా వుంది.

ఈ సంవత్సరం శిస్తు రెట్టింపు కట్టవలసి వచ్చింది. పేదరైతులకు ఈ పరిస్థితి మరీ బెడదగా తయారయింది.

"కిందటేడు కట్టమంటె శిస్తుమాఫి కావాలని లొల్లి చేస్తిరి. గవ్పుడు శిస్తు కట్టాలెనని చచ్చీ బతికీ సంపాదించుకొన్న సొమ్ము వైరదీ కని, పంపింగ్ స్కీము కని రావ్‌సాబ్ కిచ్చిర్రు. ఆయన చేసిన మెహర్బానీ ఏంది మల్ల? ప్రతిపక్ష వోళ్ల - అళ్ల ఈళ్ల అందరూ పైర్లు వోయిన కాడెల్ల సిస్తుమాపు జెయ్యాలెనంటూ గొడవ చేసిర్రు! గందు మీదట సర్కారు మాపు చేసింది. ఈ రావ్‌సాహెబ్ ఏది సెయ్యలె. మీ పైసలు గాదానికి పెట్టలె. సీదొరల్ని నమ్ముకుంటె గిట్లనె అయితది. పైసలు పాయె! మల్ల దోసాలు కిస్తీ ఒక్క మలక కట్టల్నాయె!" పట్వారీ రావ్‌సాబ్ మీది ఉక్రోషం కొద్దీ నిజం వెల్లగక్కాడు.

రైతులు దిగ్ర్భాంతి చెందారు.

"ఇట్ల జరుగుతదని మేం అనుకోల. రావ్‌సాబ్‌ని నమ్మినం. పంపులు కంటెకూడ పైసలిచ్చినం. ఇండ్లల్ల లేకుంటే, అది యిది అమ్మి, జమీనుకూడ కుదవబెట్టి అరవైయేలు పైసలిచ్చినం. దానికికూడ ఏదన్న మతలబున్నదా?" రైతులు తెల్లమొఖాలు వేసి బేలగా అడిగారు.

"ఎందుకుండది మల్ల? రావ్‌సాబ్ ఇంత పెద్దదొర అయిందంటె ఎట్లయింది? మీ లాంటి పేదోళ్ళకి మేలు జేసి, బాగుచేస్తేనేన? కానే కాదు. ఎన్నెన్నో దందాలు చేసి ఇన్నికూడ బెట్టిండు. పంపింగ్ స్కీమిచ్చి మీలాంటి గరీబుగాండ్లంత బాగుపడితే దొరకు లాబమేంది? ఎల్లప్పుడు ఇంత చౌకగ ఆయనకు కూలి కెవరు వోవాలె! ఎప్పుడూ దొరకింద ఎవరు అణిగి మణిగి వుండాలె? అట్ల గాకుంటే రావ్‌సాబ్ దొరతనమేంది మల్ల! అందుకేగా పంపింగ్ స్కీముకి సున్న మట్టిండు." పటేలు ఉన్న సత్యాన్ని వ్యంగ్యంతో వెల్లడించాడు.

"అయితే మా పైసలు—?" రైతుల ప్రశ్న.

"పైసలకేంది - చేద?—తింటడు!" పట్వారి సమాధానం.

"ఎవరు? రావ్‌సాబ్ తింటడ?"

"రావుసాబంటె ఎవరనుకుంటున్నారు? ఔ! మల్ల రాజకీయ నాయకుడు. ప్రజల సొమ్ము తివి రాజా లెక్క తిరుగుతడు. ఎవరడుగుతరు మల్ల?" పటేలు సంశయ నివృత్తి చేశాడు.

రైతులు విభ్రాంతులై పోయారు.

"మల్ల మాప—మేం ఇట్లన్నమని రావ్‌సాహెబ్‌తోని ఎవ్వరన్న అనేరు! మీరు మోసపోతున్నరని గిట్ల జెప్పినం. అటెంక మీ యిట్టం! మా సంగతి మీకు తెలుసుగద?" పట్వారీ దప్తరం తిరిగేస్తూ సిస్తు బకాయీలు పేరు పేరున చదవడం మొదలు పెట్టాడు.


కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

స్థాపితం. 1938

| | |
|---|---|
| విడి ప్రతి | ... 75 పైసలు |
| సంవత్సర చందా | ... రూ. 15-00 |

(రెండు ప్రత్యేక సంచికలతో సహా)

నేడే చందాదారులుగా చేరండి.

అన్ని హిగ్గిన్ బాథమ్స్ బుక్ స్టాల్సులో దొరుకును.

* కథాంజలి *

నెం. 10, మురుగేశ మొదలి వీధి,

మదరాసు - 600 079.